
క్లుప్తంగా

రేపు ఆరాధన ఉత్సవాలు



సిద్దయ్యగారిమఠం

బ్రహ్మంగారిమఠం: సిద్దయ్య పెద్దకుమారుడు పెద్దపీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు మంగళవారం సిద్దయ్య మఠంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఉగాది సందర్భంగా ప్రతి ఏడాది పెద్దపీరయ్య స్వామి ఆరాధన ఉత్స వాలు నిర్వహించడం ఆనవాతీగా వస్తోంది. మంగళవారం రాత్రి సిద్దయ్యమఠంలో ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం, భజనలు, కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. బుధవారం బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి సిద్దయ్యస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా అందిస్తున్న షబ్బీర్

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక మహమ్మదీయ కాలనీకి చెందిన స్వర్ణకారుడు షేక్ షబ్బీర్ హుసేన్ ఆదివారం 300 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. నూతన వస్త్రాలు, బియ్యం, చక్కర, గోధుమపిండి, సేమియాలు, ఫిత్రాలను తన తల్లిదండ్రులు షేక్ హాజీసాహెబ్, ఖతీజాబీ జ్ఞాపకార్థం అందిస్తున్నట్లు షబ్బీర్ తెలిపారు. తొమ్మిదేళ్లుగా ప్రతి ఏడాది రంజాన్ సందర్భం గా కులమతాలకు అతీతంగా తాను సంపాదిం చిన దానిలో కొంత మొత్తంతో పేదలకు రం జాన్ తోఫాను అందిస్తున్నాన్నారు. యస్‌దాన్, ఖాజాహుసేన్, సమద్, ఫయాజ్, సమీవుల్లా, అబ్దుల్ రహమాన్, జావిద్, జాకిర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన గోపాల్‌రెడ్డి

అట్లూరు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అట్లూరు అటవీ చెక్‌పోస్టు సమీపంలో కడప–బద్వేలు ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రొండా గోపాల్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. గోపాల్‌రెడ్డి ద్విచక్రవా హనంపై అట్లూరు మండలం గోపినాథపురానికి శనివారం వెళ్లారు. ఆదివారం తిరుగు ప్రయా ణంలో అట్లూరు చెక్‌పోస్టు సమీపంలో జింకలు అడ్డురావడంతో అదుపు తప్పి కిందపడ్డాడు. వాహనదారులు గుర్తించి 108 వాహనానికి సమాచారం అందించారు. సిద్దవటం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం: ఆరోగ్యమే మహాభాగ్యమని డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆరో గ్యదినం సందర్భంగా బుడ్డాయపల్లె బీసీ బాలి కల వసతి గృహంలో ఆదివారం సర్వోదయ ఇం టిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా లేకుంటే సంపద ఎంత ఉన్నా ఉపయోగం లేద న్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వేసవి కాలంలో వడ దెబ్బ తగల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల డాక్టర్ వివరిం చారు. అనంతరం వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డి, హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ సత్యవతి, ఆరోగ్య కార్యకర్త పెంచలయ్య, హెల్త్ సెక్రటరీ రెబకా, ఆశా వర్కర్లు, బాలికలు పాల్గొన్నారు.

న్యాయవాది మృతి

ప్రొద్దుటూరు క్రైం: స్థానిక పాట్టిపాడు రోడ్డులోని కావేరి రెసిడెన్సీలో నివాసం ఉంటున్న న్యాయవాది టాకూరు సురేష్‌కుమార్ (50) మృతి చెందాడు. సురేష్‌కుమార్ అవివాహితుడు. కొన్నేళ్లగా అతను అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివాసం ఉంటు న్నాడు. సురేష్‌కుమార్‌కు షుగర్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. దీంతో ప్రాక్టీసు కూడా చేయడం లేదు. ఆదివారం ఉదయం నుంచి తలుపులు తీయకపోవడంతో సాయంత్రం అపార్ట్ మెంట్ వాసులు త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా ఆయన మంచంలో పడి ఉన్నాడు. గుండె పోటుతో చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కడప కల్చరల్ : తొగటవీర క్షత్రియ సంక్షేమ సం ఘం కడప నగర శాఖ కార్యవర్గ సభ్యులు ఆది వారం ఎర్రముక్కపల్లెలోని శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ ప్రాంగణంలో నూతన తెలుగు నూతన సంవత్సరాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

వైఎస్ అవినాష్‌రెడ్డిపై షర్మిల ఆరోపణలు నిరాధారం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



వివేకానందరెడ్డి ప్రచార కార్యక్రమ ఫొటోలను చూపుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు: మాజీ వివేకానందరెడ్డి హత్య విషయంలో వైఎస్ షర్మిల అవినాష్‌రెడ్డిపై ఆధా రాల్లేని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చీమకైనా హాని తలపెట్టని వైఎస్ అవినాష్‌రెడ్డి చట్టానికి వ్యతిరేకంగా ఎలాంటి పనిచే యరని పేర్కొన్నారు. ఎంపీగా 2019లో అవినా ష్‌రెడ్డి పోటీ చేసినప్పుడు వివేకానందరెడ్డి ఆయన గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేశారని తెలి పారు. అవినాష్‌రెడ్డి గెలుపు కోసం వివేకానందరెడ్డి అహర్నిశలు కృషి చేశారని, అందుకు తానే సాక్ష్యమని గుర్తుచేశారు. వివేకానందరెడ్డి ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను ఈ సం దర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చూపించారు. వివేకానందరెడ్డిని అవినాష్‌రెడ్డి చంపించి ఉంటే స్థానికంగా ఎందుకు ఉంటారని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేక కుమార్తె సునీత ఆధారాలు లేని వ్యాఖ్యలు చేయడం సబబు కాదని హితవుపలికారు. వివేకా హత్య జరిగినప్పుడు ఆది నారాయణరెడ్డి మంత్రిగా, చంద్రబాబు ముఖ్యమం త్రిగా అధికారంలో ఉన్నారని, కేసును సీబీఐకి అప్ప గించి విచారణ చేయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారని గుర్తు చేశారు.

వైఎస్ అవినాష్‌రెడ్డి గెలుపు ఖాయం

వైఎస్ కుటుంబానికి కీడు తలపెట్టిన కాంగ్రెస్ పార్టీలో షర్మిల ఎందుకు ఉన్నారని రఘురామిరెడ్డి నిలదీశారు. ఓదార్పు యాత్ర చేపట్టిన వైఎస్ జగ న్‌పై కక్షగట్టి కేసులు పెట్టారని, 16 నెలలు జైలుకు పంపారని అన్నారు. ఈ విషయాలన్నీ షర్మిలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అన్నను జైలుకు పంపించినందుకు కోపంతో కాంగ్రెస్‌కు వ్యతిరేకం గా షర్మిల పాదయాత్ర చేసి, జగనన్న వదిలిన బాణంగా పేరు తెచ్చుకున్నారని వివరించారు. జగ న్‌కు వ్యతిరేకంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ ఏక మయ్యాయని, ఎన్ని కూటములు ఎన్నికల్లో పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాలు దక్కిం చుకుని, వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ అవినాష్‌రెడ్డి 2 లక్షల ఓట్ల మెజారిటీతో ఎంపీగా గెలుస్తాడని, జూన్ 4న ఈ విషయం తేలుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఏపీ ఐఐసీ డైరెక్టర్ డి.గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి

దువ్వూరు: రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీ పీకి ఓట్లు వేయాలని రఘురామిరెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని మదిరేపల్లె, బాలాయపల్లె, పెద్దశింగనపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజ కవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో ఇచ్చిన హామీల్లో వంద శాతం అమలు చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, జగన్ సీఎం అయ్యాక జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసు కోవాలని చెప్పారు. దువ్వూరు మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలో కోట్ల రూపాయలతో అభి వృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాల ద్వారా నేరుగా డబ్బులు మహిళల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. జన్మ భూమి కమిటీల అవినీతి పాలన కావాలో, వలం టీర్ల వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. సీఎం జగన్‌ను ఓడించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయని, ఎన్ని కూటములు ఏర్పడినా వైఎ స్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఓబుళ కొం డారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, నాయకులు అంకిరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, గోపిరెడ్డి బాబు, సుబ్బారెడ్డి, కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, హరినాథరెడ్డి, ఇరగంరెడ్డి పద్మనా భరెడ్డి, మాజీ ఎంపీపీ విజయగోపాల్ రెడ్డి, జెడ్రి నడిపి ఓబయ్య యాదవ్, సర్పంచ్‌లు నారుపల్లె నాగశిరీష, మంచాల రాజగోపాల్‌రెడ్డి, మాబు షరీఫ్, రామయ్య, సుబ్బారెడ్డి, రసూల్ గౌస్, వెంక టసుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, కోదం డరామిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీ యానాది కాలనీలో ఆది వారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేం ద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన బడి నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠ శాలకు దీటుగా అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపె ట్టారని, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, ట్యాబ్‌లను విద్యార్థులకు ఉచితంగా అందించారని వివరించారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశారని తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా రైతు లకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నా మన్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా సంఘాల రుణమాఫీ, రైతుల రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక రుణమాఫీ చేయకుండా మోసం చేశారని విమర్శించారు. సర్పం చ్ గద్ద మోషా, మాజీ సర్పంచ్ కె.దేవీప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మెంబర్ గోకుల మేరి, ఎంపీటీసీలు ఓబయ్య యాదవ్, ఎద్దుల మహేశ్వరరెడ్డి, బూసం రవి, కోఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొం డయ్య, వేమారెడ్డి, గోకుల సుధాకర్, వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఓబుళరెడ్డి, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ చౌడం రవీంద్ర పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీ మంజూరు చేయిస్తా

వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రొద్దుటూ రుకు మెడికల్ కాలేజీ మంజూరు చేయిస్తానని రాచ మల్లు శివప్రాదరెడ్డి హామీ ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పట్టణంలో జిల్లా ఆస్పత్రిని మంజూరు చేయించారని, దానికి అనుబంధంగా మెడికల్ కాలేజీని మంజూరు చేయి స్తానని చెప్పారు. స్థానిక గోల్డెన్‌పార్కులో ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లతో ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పాతికేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జగన్ సీఎం అయ్యాక రెండేళ్లపాటు కరోనా వచ్చిందని, ఆ సమయంలో ప్రజలందరికి తాను అందుబాటులో ఉండి శక్తి మేరకు సహాయం చేశారని తెలిపారు. మిగిలిన మూడేళ్ల కాలంలో వం దల కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు మం జూరు చేయించానన్నారు. ఐదేళ్లలో కనిపించని వర దరాజులరెడ్డి.. టీడీపీ ప్రొద్దుటూరు అభ్యర్థిగా ప్రక టించడంతో ఇప్పుడు ప్రజల్లో తిరుగుతున్నారని విమర్శించారు. ఏనాడైనా బడికో, గుడికో ఆయన సాయం చేశారా అని ప్రశ్నించారు.

క్రిస్టియన్‌లకు ప్రాధాన్యత కల్పించాలి



మాట్లాడుతున్న ప్రసాద్ జయకుమార్

ప్రొద్దుటూరు కల్చరల్: క్రిస్టియన్‌లకు అన్ని రాజ కీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ మాజీ ఇంజినీర్ పి.ప్రసాద్ జయకుమార్ కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆది వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం క్రిస్టియన్‌లకు సీట్లు కేటాయించడంలో రాజకీయ పార్టీలు విఫలమవుతున్నాయన్నారు. 1950–60 ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్‌లకు అవకాశం ఇచ్చిందని రాజంపేట, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల వంటి జనరల్ స్థానాల నుంచి క్రిస్టియన్ అభ్యర్థులు ఎమ్మె ల్యేలుగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. సమావేశం లో చిన్న వెంకటస్వామి, మణిప్రకాష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



దివ్యాంగుకుడికి దుస్తులు అందిస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు: స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులో నూరే హమ్జా మసీదులో మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. అల్యూమినియం దస్త గిరి ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సొసైటీకి రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, శాం తినికేతన స్కూల్ కరస్పాండెంట్ షఫీ అహ్మద్, నూర్ బాషా సంఘం నాయకులు కల్లూరు రఫిక్, ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సొసైటీ కన్వీనర్ అఫ్జల్, అబ్దుల్ రషీద్, హమ్జా మసీదు ముతవల్లి, మహబూబ్‌పీరా, ఆర్టీసీ పుల్లయ్య, మేస్త్రి సుబ్బ రాయుడు, పీఎస్ అహ్మద్ బాషా, కొమ్మద్ది మౌలా లి, హుస్సేన్ వలి, యూసుఫ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. ధైర్యంగా ఓటేయండి



కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ఖాజీపేట: మేమున్నాం.. ధైర్యంగా పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని ఖాజీపేట సీఐ రామాంజులు భరోసా ఇచ్చారు. ఖాజీపేటతో పాటు సమస్యాత్మక ప్రాం తాల్లో బీఎస్ఎఫ్ సాయుధ బలగాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించేందుకే సాయుధ బలగాలతో ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఇప్పటికే మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని చెప్పారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రాజకీయ పార్టీల నాయ కులకు కౌన్సిలింగ్ ఇస్తామని పేర్కొన్నారు.

హిమోఫీలియా వ్యాధిని అరికడదాం

కడప రూరల్ : హిమోఫీలియా వ్యాధిని అవగాహ నతో అరికడదాం అని హైదరాబాద్ లిటిల్ స్టార్ చి ల్డన్స్ ఆసుపత్రి హెమటో అంకాలజిస్ట్ వైద్యులు రమణ దండమూరి అన్నారు. కడప చాప్టర్ హిమోఫీలియా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్‌లో వరల్డ్ హిమోఫీలియా డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిమోఫీలియా అనే వ్యాధి జన్యుపరంగా వస్తుందన్నారు. ఇది రక్తా నికి సంబంధించిన అరుదైన వ్యాధి అని తెలిపారు. శరీరంలో సాధారణంగా రక్తం గడ్డకట్టకుండా రక్త స్రావం జరగడం ఈ వ్యాధి లక్షణమన్నారు. ప్రతి వంద మందిలో ఒకరికి ఈ వ్యాధి వస్తుందన్నారు. జిల్లాలో ఈ వ్యాధిగ్రస్తులు 150 మంది ఉన్నారని అన్నారు. పుట్టిన బిడ్డలో చలనం లేకుండా, అవయ వాలు అచేతనంగా ఉండడం ఈ వ్యాధి లక్షణమని తెలిపారు. ఈ లక్షణాలు కలిగిన వారిని హెమటాల జిస్ట్ (రక్త సంబంధిత) వైద్యులను సంప్రదించడం మంచిదన్నారు. కాగా ఈ వ్యాధికి ఇప్పుడు మెరుగైన మంచి మందులు ఉన్నాయని పేర్కొ న్నారు. పభుత్వం ఈ వ్యాధిగ్రస్తులకు అండగా ఉం డి సహాయ సహకారాలు అందించడం అభినందనీ యమని తెలిపారు.

కనుల పండువగా కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో గంగా, రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆల యంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా అగ స్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషే కం, రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన చేసి అలంకరించారు. అనంతరం గణపతి, నవగ్రహ, రుద్రహోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పిం చారు. సాయంత్రం గంగారాజరాజేశ్వరి సమేత అగ స్త్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి కాలక్షేప మండపంలోని వేదికపై ఆశీ నులు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణం జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేడు భస్మహారతి

అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అమా వాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోశకాలంలో ఉజ్జయిని మహాకాళేశ్వరుని వలే పూజా, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు భస్మహారతి నిర్వహిస్తారు.

ఆరోగ్యాన్ని అందరికీ కల్పించాలి



కడప ఎడ్యుకేషన్: కరపత్రాలను విడుదల చేస్తున్న ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్



కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న ప్రసన్నలత

కడప ఎడ్యుకేషన్: ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ఆరోగ్యాన్ని అందరికీ కల్పించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకరావాలని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్, యూనియన్ ప్రతినిధి రామాంజు లరెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జేవీవీ ప్రతినిధులు సునిత, బాలఓబన్న, శివారం, యూటీఎఫ్ నాయ కురాలు సరస్వతి, హెల్త్ డిపార్టుమెంట్ నరసింహా రెడ్డి, మధు, గోవిందులతో కలిసి కడప యూటీఎఫ్ కార్యాలయంలో పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితి చూస్తుంటే చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు జీవన విధానం, ప్రభుత్వాల అలసత్వం వల్ల ఆరోగ్యం మన చేతిలో ఉండటం లేదన్నారు. ప్రభు త్వాలు ఆరోగ్య రంగంలో ఖర్చు పెట్టాల్సినటువం టి నిధులను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు కంపెనీలను పోషించడానికి ఆయుష్మాన్ భారత్ అని, ఆరోగ్యశ్రీ అని కేవలం ఇన్సూరెన్స్‌ను మీకు కల్పిస్తున్నాయని అన్నారు. నిజంగా సామాన్యుడికి కావాల్సింది ఇన్సూరెన్స్ కాదని సరైన జీవన విధానం అన్నారు. అందరికీ ఆరోగ్యం కల్పించాలని ఏపీ మెడికల్ అం డ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల షుగర్, బీపీ, థైరాయిడ్, క్యాన్సర్, ఫ్యాటీ లివర్ వంటి దీర్ఘకాలిక రోగాలపై అవగాహన సద స్సులను నిర్వహిస్తుందన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యవం తమైన జీవనాన్ని కొనసాగించాలని అర్బన్ హెల్త్ ట్రెనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత తెలి పారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సం దర్భంగా ఆమె తన బృందంతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఆరోగ్య అంశా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి వద్ద కోట్లాది రూపాయల ఆస్తులున్నా దానిని అనుభవించేందుకు ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ నియమిత ఆహార అలవాట్లను కలిగి ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే సాధారణ జీవనశైలి, ఉన్నత ఆలోచనలు కలిగి ఉండా లన్నారు. కరోనా రక్కసిని గుర్తుకు తెచ్చుకుంటూ మానవ సంబంధాలు కొనసాగిస్తూ నైతిక విలువలతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ వైద్యులు నవీద్, ప్రశాంతి, సౌమ్య, సుకన్య, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుతో మత సామరస్యం

కడప కార్పొరేషన్ : ఇఫ్తార్ విందులతో అన్ని వర్గాల ప్రజల మధ్య సోదరభావం, మత సామరస్యం ఏర్ప డుతుందని డిప్యూటీ సీఎం అంజద్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక మాచుపల్లె ఘాట్‌లోని మసీద్ ఏ రియాజుల్ జిన్నాలో 28వ డివిజన్ కార్పొరేటర్ అరీఫుల్లా బాషా, నయీం, జాకీర్, జాబీర్‌ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం అంజద్‌బా షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశ్వశాంతి కోసం అల్లాహ్‌ను ప్రార్థించా లన్నారు. దైవారాధనకు, ధార్మిక చింతనకు, క్రమశి క్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ప్రతీక అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి ఉపవా సాలు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, కె.కొం డయ్య, అజ్మతుల్లా, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉస్మాన్ మస్జిద్‌లో..

కడప కల్చరల్ : నగరంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న ఉస్మాన్ మస్జిద్‌లో రంజాన్ మాసాన్ని సందర్భంగాఆది వారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

మిరప ధరలు పతనం

పెద్దముడియం : మిరప ధరలు భారీగ పతనం కావడం, నిల్వ చేసుకోవడానికి శీతల గోదాములలో స్థలం లేకపోవడంతో మిరప రైతులు కుదేలవుతున్నారు. మండలంలో దాదాపు 1000 ఎకరాలలో మిరప పంటను రైతులు సాగు చేశారు. వర్షాలు పడకపోవడం తో మైలవరం జలాశయం నీరుతో మిరప పంటను రైతులు సాగు చేశారు. గత సంవ త్సరం రూ.200 పలికిన క్వింటా ధర నేడు రూ.100కు పతనమవడంతో రైతులు తీవ్ర నష్టాల బాటలో ఉన్నారు. పంట దిగుబడి చేతికి రావడంతో పంటను అమ్ముకుందామం టే ధరలు లేక పంటను నిల్వచేద్దామంటే ఈ ప్రాంతంతో ఉన్న శీతల గిడ్డంగిలలో ఉన్న స్థలం లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పుడున్న ధరలకు పం టను అమ్ముకుంటే నష్టాలను చవి చూడాల్సి వస్తుందని మిరప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ముద్దల పండుగ

కమలాపురం : గంగమ్మ.. మమ్మల్ను చల్లగ చూడవమ్మా అంటూ భక్తులు స్థానిక మార్కెట్‌వీధిలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లిని వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఆదివారం గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుంచే కాక సమీప ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు గంగమ్మకు బోనాలు తీసుకొచ్చి చల్ల ముద్దలు ఏర్పాటు చేసి, జంతు బలులు ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు ఇంటికి చేరి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలని మహిళా భక్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న గోవిందరెడ్డి, నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

పోరుమామిళ్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం గానుగపెంటలో ఎమ్మె ల్సీ ప్రజాదీవన, ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ న్మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు, విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో గణ నీయమైన మార్పులకు శ్రీకారం చుట్టారని కొని యాడారు. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరా జ్యాన్ని ప్రజలకు అందించారని ప్రశంసించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అవి నాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను గెలిపిం చాలని కోరారు. ఈ ప్రచారంలో పీఆర్‌ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, నియోజకవర్గ సచివా లయాల కన్వీనర్ కల్లూరు రమణారెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సింగల్‌విండో అధ్యక్షులు వెంగలరెడ్డి, సర్పంచ్ చిన్న వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు, ఫణీంద్రారెడ్డి, వెంకటయ్య, చిన్న గురవయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

గోపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అభ్యర్థిం చారు. ఆదివారం రాచాయపేట పంచాయతీలో పరి ధిలోని వీరారెడ్డినగర్, చెన్నవరం, బెడుసుపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సూచించిన వారికే ఇళ్లు, పెన్షన్లు ఇచ్చారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్య క్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, సర్పంచ్ నాగేంద్ర, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెం కటసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు హరికృష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, శివారెడ్డి, అబ్బిరెడ్డి, శ్రీరాము లురెడ్డి, కె.రమణారెడ్డి, తిరుపాలు, ఎస్.సుబ్బరా యుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

బెడుసుపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్య ర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించుకుంటామని స్థానికులు ప్రకటించారు.